ప్రతీ నీటి బొట్టును ఒడిసిపట్టాలి : శ్రీరాములు

సమావేశంలో మాట్లాడుతున్న సాహితీ వేత్త బడుగు శ్రీరాములు

చౌటుప్పల్, మార్చి 22 : ప్రతీ నీటి బొట్టును ఒడిసిపట్టాలని ప్రముఖ సాహితీ వేత్త బడుగు శ్రీరాములు అన్నారు. పట్టణంలోని జడ్పీహెచ్ఎస్‌లో ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పాలకూర్ల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో జలమే జీవం.. జలమే బలం అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించగా ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూగర్భజలాలు తగ్గిపోతున్నందున నీళ్లను జాగ్రత్తగా వాడుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ పాలకూర్ల మురళీ గౌడ్, పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం రాంబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాటేపల్లి బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేయాలి : సీపీఐ

కాటేపల్లి మెయిన్ రోడ్డుపై ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

మోటకొండూర్, మార్చి 22 : రాయగిరి–మోత్కూర్ రహదారిపై ఉన్న మండలంలోని కాటేపల్లి వద్ద అసంపూర్తిగా పన్న బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ డిమాండ్ చేశారు. కాటేపల్లి మెయిన్ రోడ్డుపై పార్టీ నాయకులతో కలిసి శనివారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం, నాయకులు ఆలేటి బాలరాజు, నరసింహ, మంచాల రాధమ్మ, బొలగాని అశోక్, రామిరెడ్డి, నల్ల రాములు, సుదర్శన్ తదితరులున్నారు.

పేద విద్యార్థినికి స్కూల్ ఫీజు అందజేత

విద్యార్థినికి స్కూల్ ఫీజు చెక్కు అందిస్తున్న సూదగాని రాజు

భువనగిరి అర్బన్, మార్చి 22 : పట్టణంలోని విజ్ఞాన్ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని రాచమల్ల ఆలేఖ్య పాఠశాలకు చెల్లించాల్సిన ఫీజు రూ.32, 500 చెక్కును యువ టీమ్ కన్వీనర్ సూదగాని రాజు శనివారం పాఠశాల ఆవరణలో విద్యార్థినికి అందించారు. కార్యక్రమంలో సభ్యులు పచ్చిమట్ల రాజు, పోత్నక్ సన్నీ, జంగిటి వరుణ్, పాల్గొన్నారు.

ఉపాధి హామీ పెండింగ్ బకాయిలను చెల్లించాలి : స్వామి

వెంకటాపురంలో ఉపాధి కూలీలతో కలిసి మాట్లాడుతున్న స్వామి

వలిగొండ, మార్చి 22 : ఉపాధి హామీ కూలీల 6 వారాల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిరిపంగి స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో శనివారం ఆయన ఉపాధి హామీ పనులను పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు జక్కుల రాములు, నరసింహ, కర్ణకంటి యాదయ్య, సరిత ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి

సహకార సంఘం అభివృద్ధికి సహకరించాలి : భూపాల్‌రెడ్డి

భూదాన్ పోచంపల్లి, మార్చి 22 : వ్యవసాయ సహకార సంఘ అభివృద్ధికి రైతు లందరూ సహకరించాలని పీఏసీఎస్ చైర్మన్ కందాల భూపాల్‌రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో శనివారం సంఘం అర్థ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలోనే పోచంపల్లి పీఏసీఎస్ ఆదర్శ సొసైటీగా నిలిచిందన్నారు. పట్టణంలోని డీసీసీ బ్యాంకును రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సామమోహన్‌రెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మద్ది అంజిరెడ్డి, కుక్క దానయ్య, సీఈఓ ఎస్. బాల్‌రెడ్డి, డైరెక్టర్లు రామసాని చంద్రశేఖర్‌రెడ్డి రాజ మల్లేశ్ పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించాలని వినతి

మున్సిపల్ కమిషనర్ అంజన్‌రెడ్డికి వినతి పత్రం అందిస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి, మార్చి 22 : పట్టణ కేంద్రంలోని ఇందిరానగర్ 4వ వార్డులో గల కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని సీపీఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి కమిషనర్ అంజన్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓపెన్ డ్రైనేజీగా ఉన్నదాన్ని అండర్ గ్రౌండ్‌గా నిర్మిస్తామని చెప్పి మరమ్మతులు చేసి వదిలేయడం వల్ల దుర్వాసన వెదజల్లుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు మంచాల మధు, బుగ్గ లక్ష్మయ్య, వడ్డేపల్లి యాదగిరి, షాహిద్ అలీ, అనసూయ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

పేరు మార్పు

నేను అనగా సురగాని రమేష్, తండ్రి సైదులు, వయస్సు:35 సం॥లు, వృత్తి: ప్రభుత్వ ఎంప్లాయి, నివాసం: ఇంటి నెం. 2-73, ఆకుపాముల గ్రామము, మునుగాల మండలము, సూర్యాపేట జిల్లా వాస్తవ్యుడను. నేను నాయొక్క కుమారుడి పేరును సురగాని మానిష్ నుండి సురగాని దేవాన్స్‌గా మార్చుతున్నాను. కావున ఇప్పటి నుండి నా యొక్క కుమారుని పేరును సురగాని దేవాన్స్‌గా పిలువగలరు.

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073. NT-330667-All

EAPCET NEET
ONLINE CRASH COURSE
30 days @ Rs 8888/-
TEST SERIES
5 Grand Tests @ 888/-
50% Discount Today
Call: 8645 322 633
Jatadhara Ed Tech

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PLOT FOR SALE

★శ్రీశైలం హైవే ఫ్యూచర్ సిటీతో రియల్ బూమ్. 30 వేల ఎకరాలలో అత్యంత అభివృద్ధి చెందుతున్న 4th సిటీలో ప్లాట్లు కొనండి... మంచి రాబడి... 6 వేలకే 1 చ॥గజం. Cont: 8008091512. NT-329885

ధరణి పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

● కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, మార్చి 22: ధరణి పెండింగ్ సమస్యలను వారం రోజుల్లో పరిష్కరించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ధరణి సమస్యలపై కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆర్డీఓలు, తాసీల్దార్లు, రెవెన్యూ అధికారులతో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. తాసీల్దార్లు గిఫ్ట్ రిజిస్ట్రేషన్లపై ఏమైనా ఫిర్యాదులు వస్తే అదే రోజు ఆ రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన వివరాలను కలెక్టరేట్‌లోని ఈ–సెక్షన్, కలెక్టరేట్–ఏకు పంపించాలని ఆదేశించారు. ప్రభుత్వ, పట్టా భూముల వివరాలను సేకరించాలని, సోషల్ వెల్ఫేర్, హౌస్ సైట్స్‌కి కేటాయించిన భూముల వివరాలను గ్రామాల వారీగా తాసీల్దార్ కార్యాలయంలో అందుబాటులో ఉంచాలని సూచించారు. భూదాన్ భూముల రిజిస్టర్‌ని పరిశీలించి నిషేధిత జాబితాలో ఉన్నాయో లేవో చూడాలని చెప్పారు. ఆర్ఎస్ఆర్‌లో ఎక్కువ, తక్కువ ఉన్న సర్వే నంబర్లను గ్రామాల వారీగా గుర్తించి అక్రమంగా ధరణిలో నమోదు అయిన వ్యక్తులను గుర్తించి తొలగించాలని ఆదేశించారు. ప్రభుత్వం ఇసుక విధానాన్ని కఠినంగా అమలు చేయాలని చెప్పారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడిన వారికి జరిమానాలు విధించడంతో పాటు బైండోవర్ చేయాలని చెప్పారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్డీఓలు వేణు మాధవరావు, సూర్యనారాయణ, శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

'పది' పరీక్షల్లో పారపాట్లకు అవకాశం ఇవ్వొద్దు

సూర్యాపేట: పదో తరగతి పరీక్షల నేపథ్యంలో ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వొద్దని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కాకతీయ హైస్కూల్‌లో పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించి అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. కాగా, జిల్లా వ్యాప్తంగా 67 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన హిందీ పరీక్షకు 11,901 మంది విద్యార్థులకు గాను 11,876 మంది హాజరయ్యారని చెప్పారు. కలెక్టర్ వెంట తాసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ శ్రీహరి ఉన్నారు.

బీఆర్ఎస్‌వీ నాయకుల ముందస్తు అరెస్ట్

నేరేడుచర్లలో బీఆర్ఎస్‌వీ నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు

తిరుమలగిరి, మార్చి 22: ప్రభుత్వం నిరుద్యోగులు, విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలనే డిమాండ్‌తో శనివారం అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన బీఆర్ఎస్‌వీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో బీఆర్ఎస్‌వీ నాయకులు కారుపోతుల నరేశ్, పత్తేపురం త్రిశూల్, జగన్, సోమేశ్, విష్ణు ,అర్జున్, శోభన్‌బాబు, సందీప్ తదితరులు ఉన్నారు.

నేరేడుచర్ల: ప్రజాపాలన అంటే అక్రమ అరెస్టులా అని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్ ప్రశ్నించారు. బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడికి వెళ్లేందుకు సిద్ధమైన మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్వీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హామీలను అమలు చేయలేక అరెస్టులతో పాలన సాగిస్తున్న కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెబుతారని అన్నారు. అరెస్టయిన వారిలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రమావత్ అశోక్, నందిపాటి మహేశ్ ఉన్నారు.

పెన్‌పహాడ్: మండలం నుంచి అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన పలువురు బీఆర్ఎస్ నాయకులను పెన్‌పహాడ్ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో ఒగ్గు గోపి, దాసరి శ్రీనివాస్, రవి, రంగినేని శ్రీకాంత్ ఉన్నారు.

కోదాడ రూరల్: బీఆర్ఎస్ పార్టీ పట్టణ యువజన నాయకుడు ఎండీ.ఇమ్రాన్‌ఖాన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

పెన్‌పహాడ్‌లో..

కోదాడ రూరల్: ఇమ్రాన్‌ఖాన్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు

నీటి పొదుపుపై అవగాహన సదస్సు

మద్దిరాల, మార్చి 22: ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో జిల్లా భూగర్భ జల వనరుల శాఖ ఆధ్వర్యంలో రైతులకు, ప్రజలకు నీటి వినియోగం, పొదుపుపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో జిల్లా జల వనరుల శాఖ అధికారి ఎం.బాలు, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, ఏఓ అనీసారూహి తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి, మార్చి 22: ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని సాగర్ సిమెంట్స్ పరిశ్రమ ఆధ్వర్యంలో నీటి ప్రాముఖ్యత, పరిరక్షణ, భూగర్భ జలాలను పెంచేందుకు చేపట్టాల్సిన చర్యలపై పరిశ్రమలో, మండలంలోని పెదవీడు గ్రామంలో శనివారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పరిశ్రమ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎంవీ.రమణ మూర్తి, ప్లాంట్ మేనేజర్ లింగమూర్తి, సంస్థ పర్యావరణ విభాగాధిపతి నాగేశ్వరరావు, హెచ్ఆర్ మేనేజర్ హేమంత్‌కుమార్, పరిశ్రమ ప్రతినిధులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

స్వపరిపాలన దినోత్సవంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

నేరేడుచర్ల, మార్చి 22: మండలంలోని చిల్లేపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, రాజకీయ నాయకులు, అధికారులుగా విద్యార్థులు ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం దీప్లానాయక్, ఉపాధ్యాయుడు మూలగుండ్ల వెంకటరెడ్డి, శ్రీను, రాములమ్మ పాల్గొన్నారు.

మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్

గరిడేపల్లి: పోలీసుల అదుపులో ప్రజా సంఘాల నాయకులు

మఠంపల్లి, మార్చి 22: గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలనే డిమాండ్‌తో మాజీ సర్పంచులు శనివారం అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చారు. మండలం నుంచి అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన పలు గ్రామాల మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా యాతవాకిళ్ల గ్రామ మాజీ సర్పంచు కోలాహలం లక్ష్మీనరసింహరాజు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి డబ్బులు పెట్టి ఆర్థికంగా నష్టపోయామని, బిల్లులు చెల్లించమంటే అరెస్టులు చేయడం అన్యాయమని పేర్కొన్నారు.

ప్రజా సంఘాల నాయకుల అరెస్ట్

గరిడేపల్లి: రాష్ట్రంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన మండలానికి చెందిన పలువురు ప్రజా సంఘాల నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో ప్రజా సంఘాల నాయకుడు తుమ్మల సైదయ్య, సీపీఐ నాయకులు కడియాల అప్పయ్య, వెంకటరెడ్డి, బొందయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దోసపాటి భిక్షం, సుధాకర్, బి.శ్రీనివాస్, జె.కోటేశ్వరరావు, మల్ల వెంకన్న, ఉపేందర్, నరహరి ఉన్నారు.

పోలీసుల అదుపులో యాతవాకిళ్ల మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహరాజు

చలివేంద్రం ప్రారంభం

పాలకవీడు, మార్చి 22: మండలంలోని బొత్తలపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ వైస్ ఎంపీపీ ఉపేందర్‌రావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ కార్యదర్శి ఉప్పెల్లి బాబు తన సొంత ఖర్చుతో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాలను సందర్శించిన డీఈఓ

తిరుమలగిరి, మార్చి 22: మండల కేంద్రం తిరుమలగిరిలోని పదో తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ శనివారం సందర్శించారు. పరీక్ష కేంద్రాల నిర్వహణ, సౌకర్యాల కల్పనపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శాంతయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

తిరుమలగిరి, మార్చి 22: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తొండ గ్రామానికి చెందిన చెరుకు నర్సయ్య (70) శుక్రవారం రాత్రి గ్రామంలోని ఎస్సీ కాలనీ వైపు నుంచి రోడ్డు దాటుతున్న క్రమంలో వెలిశాల నుంచి తిరుమలగిరి వైపు వెళ్తున్న బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నర్సయ్యను చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతిచెందారు. నర్సయ్య కుమారుడు సైదులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ నికోలస్ తెలిపారు.

'ఆరు గ్యారెంటీలను విస్మరించిన ప్రభుత్వం'

అనంతగిరి, మార్చి 22: కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఎన్నికల హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్‌నాయక్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటి అమలులో మాత్రం జాప్యం చేస్తుందని విమర్శించారు. రైతులందరికీ రుణమాఫీ అవ్వలేదని, రైతు భరోసా అందరికీ దక్కలేదని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా అర్హులకే అందేలా చూడాలని పేర్కొన్నారు.

వల్లభాపురం వాసికి డాక్టరేట్

చివ్వెంల, మార్చి 22: మండలంలోని వల్లభాపురం గ్రామానికి చెందిన అజహారుద్దీన్ ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందారు. ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం పర్యవేక్షణలో 'కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డులు పొందిన తెలంగాణ రచనలు, వస్తు రూప వైవిధ్యం' అనే అంశాలపై చేసిన పరిశోధనలకు గాను డాక్టరేట్ పొందినట్లు అజహారుద్దీన్ శనివారం విలేకరులకు తెలిపారు. ఆయన ప్రస్తుతం హైదరాబాద్‌లోని మైనార్టీ గురుకుల కళాశాలలో లెక్చరర్‌గా విధులు నిర్వహిసున్నారు.

పీఎం కుసుమ్ పథకాన్ని రైతులు వినియోగించుకోవాలి

● అదనపు కలెక్టర్ రాంబాబు

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాంబాబు

సూర్యాపేట, మార్చి 22: వ్యవసాయంలో సౌర విద్యుత్‌ను వినియోగించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్ ఉర్జా సురక్షా ఏవం ఉత్థాన్ మహాభియాన్(పీఎం కుసుమ్) పథకాన్ని ప్రారంభించిందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. జిల్లా కేంద్రంలోని టీజీఎస్‌పీడీఎస్ఎల్ సర్కిల్ కార్యాలయంలో పీఎం కుసుమ్ పథకంపై శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సౌర శక్తి ఆధారిత సాగు పంపులు, గ్రిడ్ కనెక్టెడ్ సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సహాయం అందిస్తుందని తెలిపారు. పథకంలో భాగంగా 500 కిలోవాట్ల నుంచి 2 మెగావాట్ల సామర్థ్యం వరకు గ్రిడ్ కనెక్టెడ్ సోలార్ విద్యుత్ ప్లాంట్లు వ్యవసాయ భూముల్లో ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. ఇందు కయ్యే ఖర్చులో 70 శాతం బ్యాంక్ లోన్ ఇప్పిస్తామని, 30 శాతం రైతులు సొంతంగా ఖర్చు చేయాల్సి ఉంటుందని వెల్లడించారు. ఇప్పటి వరకు జిల్లాలో 286 రిజిస్ట్రేషన్స్ వచ్చాయని చెప్పారు. సమావేశంలో ఎస్ఈ ఫ్రాంక్లిన్, డీఈ టెక్నికల్ దాలినాయుడు, డీఈ ఆపరేషన్స్ శ్రీనివాస్, ఎల్‌డీఎం బాపూజీ తదితరులు పాల్గొన్నారు.

'రైతులు ధాన్యాన్ని గిడ్డంగులలో నిల్వ చేసుకోవాలి'

రైతులకు అవగాహన కల్పిస్తున్న జేడీ మరియదాస్

గరిడేపల్లి, మార్చి 22: గిడ్డంగులలో ధాన్యం నిల్వ చేసుకొని ఎక్కువ ధర పలికినప్పుడు విక్రయిస్తే రైతులు అధిక లాభాలు పొందవచ్చని జాతీయ మొక్కల ఆరోగ్య పరిరక్షణ సంస్థ జాయింట్ డైరెక్టర్ ఎ.మరియదాస్ అన్నారు. మండలంలోని గడ్డిపల్లి కేవీకేలో వేర్‌హౌస్ డెవలప్‌మెంట్ రెగ్యులేటరీ యాక్ట్, నెగోషియబుల్ వేర్‌హౌస్‌పై రైతులు, వ్యాపారులు, పప్పు మిల్లు యజమానులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ధాన్యం నిల్వ చేసుకునే విధానం, పాటించాల్సిన జాగ్రత్తలు, నష్ట నివారణ చర్యలపై తెలియజేశారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డి.నరేశ్. డి.ఆదర్శ్, ఎ.కిరణ్, టి.మాధురి, రైతులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ప్రారంభించాలి

● తాసీల్దార్ ఆంజనేయులు

మునగాల: మాట్లాడుతున్న తాసీల్దార్ ఆంజనేయులు

మునగాల, మార్చి 22: ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ప్రారంభించాలని తాసీల్దార్ ఆంజనేయులు ఆదేశించారు. శనివారం మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యాసంగి వరి కోతలు ప్రారంభమైనందున అలసత్వం వహించొద్దని సూచించారు. గత వానకాలంలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మార్పులు ఉంటే వెంటనే తెలియజేయాలని అన్నారు. సమావేశంలో ఎంపీడీఓ రమేశ్ దీన్‌దయాల్, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, ఏఓ రాజు, ఏపీఎం నగేశ్ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: యాసంగి ధాన్యం కొనుగోళ్లపై తాసీల్దార్ లాలునాయక్ సంబంధిత అధికారులతో తాసీల్దార్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఏఓ అనిల్‌కుమార్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ దారావత్ అజయ్‌నాయక్, క్లస్టర్ ఏఈఓలు, వీబీకేలు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి : ఎంపీడీఓ

నూతనకల్, మార్చి 22: వేసవిలో నర్సరీల్లోని మొక్కలను సంరక్షించాలని ఎంపీడీఓ సునీత అన్నారు. మండలంలోని మాచనపల్లి, లింగంపల్లి గ్రామాల్లోని నర్సరీలను శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలకు క్రమం తప్పకుండా నీరందించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రతి నర్సరీకి గ్రీన్ నెట్ ఏర్పాటు చేయాలని, ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్తవి నాటాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శులు ఉమేశ్, మధు తదితరులు పాల్గొన్నారు.

'చలో హైదరాబాద్'లో పాల్గొనేందుకు అనుమతివ్వాలి

● ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్మికుల వినతి

వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు, పంచాయతీ కార్మికులు

మఠంపల్లి, మార్చి 22: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్‌తో ఈ నెల 25వ తేదీన తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొనేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ మండల పరిషత్ కార్యాలయ అధికారులకు పలువురు గ్రామ పంచాయతీ కార్మికులు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రన్‌మియా, యూనియన్ అధ్యక్షుడు సైదానాయక్, కోళ్ల గురవారెడ్డి, బాల సైదా, భూక్య సైదా తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలి : మండల వైద్యాధికారి ఆశ్రితరెడ్డి

నూతనకల్, మార్చి 22: వేసవి కాలం సమీపిస్తున్నందున ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని మండల వైద్యాధికారి ఆశ్రితరెడ్డి సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రజలు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. సమావేశంలో సీహెచ్ఓ చరణ్‌నాయక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి : సీపీఎం

తాసీల్దార్ జ్యోతికి వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

మేళ్లచెర్వు, మార్చి 22: ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం తాసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తాసీల్దార్ జ్యోతికి వినతిపత్రం సమర్ప